# పతిదేవుడు



— సత్యవాడ సోదరీమణులు

చిట్టి చిట్టి మెత్తని చేతుల స్పర్శ తీయని అనుభూతి గిలిగింతలు పెడుతుంటే... మెలకువ వచ్చింది ప్రభాకరానికి. ఆరు నెలల బాబు అతని జుట్టులోకి తన చిన్నారి వేళ్ళు పోనిచ్చి లాగుతున్నాడు ఓ క్షణం... చిట్టి చిట్టి పిడికిళ్ళు బిగించి గుండెను తడుతున్నాడు మరో క్షణం. ప్రతి రోజూ ఇలాగే నిద్ర మేల్కోవటం, బాబుని హృదయానికి హత్తుకొని మరికాసేపు నిద్రా, మెలకువ కానీ మగతలో వాడిని ముద్దాడటం అతని కెంతో ఇష్టం.

అరవింద తెలతెలవారుతుంటే ... బిడ్డని భర్త ప్రక్కలో పడుకోపెడుతుంది. ప్రభాకరానికి అలా బాబు తన ప్రక్కలోకి రాగానే జీవితం ఎంతో తీయగా అన్పిస్తుంది. వాడు తన హృదయానికి కలిగించే గిలిగింతలతో తనువు కిచ్చే పులకింతలతో మిగిలిన రోజంతా ఎలాటి పరిస్థితులెదురైన ఎదుర్కోగలుగుతాడు.

కలత నిద్రలో విచిత్రమైన కల. బుద్ధుడు రాజ ప్రసాదాన్ని వదలి కదలిపోతున్న దృశ్యం. తన అపురూపమైన అనురాగానికి చిహ్నంగా యశోధర ప్రపంచంలోనికి తీసుకువచ్చిన పసిడి ముద్ద పసి రాహులు కుమారుడిని వదలి వెళ్ళిపోవటానికి ఆ తండ్రి మనస్సు ఎలా ఒప్పిందబ్బా! వీడొక్క క్షణం ప్రక్కన లేకపోతే తన హృదయం ఎలానో అయిపోతుంది. బిడ్డని మరింత గాఢంగా హత్తుకున్నాడు. నిద్రా మెలకువ కాని ఈ మగతలో తనెందుకు బుద్ధ నిష్క్రమణం చూసినట్టు! ఆ భగవానునితో, ఆ మహాత్మునితో తనను సరిపోల్చుకోవడం ఏమిటి? ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు.

దిగ్గున లేచి కూర్చున్నాడు. తండ్రి స్పర్శ దూరం కావడంతో కేర్ మన్నాడు బాబు. అరవింద ఎక్కడ వున్నట్లు? పెరట్లో పనులేమైనా చేస్తుందా! బాబుని చేతుల్లోకి తీసుకున్నాడు. అటు ఇటు చూస్తూ "అరూ, అరవిందా!" అంటూ పిలిచాడు. ఆమె నుంచి జవాబు రాలేదు. పిల్లాడిని ఎత్తుకొని వంటింట్లోకి వెళ్ళాడు. రాత్రి సర్దిపెట్టిన వంటిల్లు అలానే వుంది. కాఫీ కూడా చేసినట్టు లేదు. మళ్ళీ బిగ్గరగా పిలుస్తూ ... పెరటి వైపు వెళ్ళాడు. అక్కడా అరవింద జాడ లేదు.

'అరె! ఏమైనట్టు? ఇంత ప్రొద్దున్నే ఎక్కడికి వెళ్ళినట్టు బాబుని వదిలేసి మరీ! అతనిలో ఆలోచనలు తీవ్రం చేస్తూ మరింతగా ఏడుపు లంకించుకున్నాడు బాబు.

"ఉండరా! తండ్రీ! ఊరుకో! అమ్మ వస్తుందిగా!" బుజ్జగిస్తూ మళ్ళీ గదిలోకి వెళ్ళి బాబుని ఉయ్యాలలో వేసి ఊపసాగాడు. ఆ ఊపుకో, తండ్రి సుతిమెత్తని లాలనకో ఆకలిగానున్నా, నిద్రలోకి జారుకున్నాడు ఆ పసిబిడ్డ.

వీధి తలుపు తెరిచి వుండటంతో అరవింద ఏ పొరుగింటికో వెళ్ళి వుంటుందని నిశ్చయించు

కున్నాడు. కాలకృత్యాలు తీర్చుకుని కాఫీ కాచు కుని తాను తాగి, అరవింద కోసం ఫ్లాస్కులో పోసాడు. అయినా చెప్పాపెట్టకుండా ఎక్కడికి వెళ్ళినట్లు?

రాగానే కాస్త గదమాయించాలి. పసిపిల్లాడిని వదలి ప్రొద్దున్నే ఈ పెత్తనాలేమిటి? గట్టిగా అడగాలి. తన ఊహకి తనకే నవ్వొచ్చింది. తను భార్యని గదమాయించటమా! పెత్తనాలూ, ఇలాంటి మాటలు ఉపయోగించి మందలించటమే! అరవింద తన ఇల్లాలైన ఈ రెండేళ్ళలో తనెప్పుడూ ఇలాంటి పనులు చెయ్యలేదు. అసలు ఆమె తనకా అవకాశమే ఇవ్వలేదు. మనస్సులో ఏవో పెట్టుకుని ప్రతి చిన్న విషయానికి కస్సున లేస్తుంది.

"ఈ పని నాకు నచ్చలేదు అరూ..." అనబోతే... బుసలు కొడుతుంది. ఆమె మనస్సులో ఆలోచనలు తమ ఇద్దరి జీవితాలు పెనగే ముందు తెలిసి వుంటే బావుండేది. నా కటువంటి అభిప్రాయమే లేదని సూటిగా చెప్పేసి వుండేవాడు. కాని... అరవింద కాపురానికి వచ్చేదాక ఆమె మనస్సులో విదేశ పర్యటన పట్ల అంతటి మోజు వుందని, ఎప్పటికైనా స్వదేశాన్ని వదలి వేరే ఎక్కడైనా స్థిరపడాలని కలలు కంటున్నదని తనకి తెలియదు.

అరవింద అయినింటి బిడ్డ. కలవారి అమ్మాయికి వుండవలసిన లక్షణాలు అన్నీ ఆమెకు అలవడే వున్నాయి. దర్పం, అహంకారం ఆమె ప్రతి చర్యలోనూ కనిస్తూనే వుంటాయి. తన కంత లక్ష్మీకటాక్షం లేకపోయినా సరస్వతీదేవి దయామయ వీక్షణాలు ప్రసరించాయి తన పైన. తండ్రి కష్టపడి చదివిస్తే తను మరింత శ్రమించి, పట్టుదలతో విద్యార్థి దశలో విద్యార్జనే సర్వస్వంగా భావించి డాక్టర్ కాగలిగేడు. అసలు అంత సంపన్నుల ఇంట ఆడపడుచుని పెళ్ళి చూపులు చూడటానికే మనస్కరించలేదు. ఆ... మాటే నాన్నతో అంటే... "కోరి కోరి మన స్థితి తెలిసి కూడా పిల్లనిస్తామని కబురంపారు. అక్క పెళ్ళికి బోలెడు కట్నం కావాలి. ఆ అమ్మాయిని చూస్తే ఏం పోయింది" మందలింపు. అరవిందను పెళ్ళిచూపుల్లో చూడగానే తన ఆలోచనలు పటాపంచలైపోయాయి. ఆమె అందం, కళ్ళలోని చురుకుదనం, కలివిడిగా తీయగా మాట్లాడే తీరు అన్నింటికి ఆ యువ హృదయం, ఆకర్షణకు లోనైంది.

ఇల్లరికం పేరు చెప్పకుండా అలానే అల్లుడ్ని ఉపయోగించుకోవచ్చునని ఆమె తండ్రి, తన మోజులు, కోరికలు తీరుస్తూ ఎక్కడికి వెళ్దామంటే అక్కడికి వెంటబడి వచ్చే భర్త లభ్యమవుతున్నాడని అరవింద ఊహ అల్లుకుంటున్నారని తనెలా పసిగట్టగలడు?

"మీరు ఏ ఉద్యోగమూ చేయనక్కర్లేదండి. మా నాన్నకి మనం తరతరాల వరకు ఎంత జల్సాగా తిన్నా తరగని ఆస్తి. హాయిగా విదేశాల్లో ఏంజాయ్ చేద్దాం" అలా అరవింద అనేసరికి తనదిరిపడ్డాడు. అప్పటికి తన పెళ్ళై ఓ నెల గడిచిపోయింది. అరవింద అందం, అమెకున్న సిరిసంపదలు లేకున్నా, అటు నుంచి వచ్చిన కట్నం డబ్బుతో అక్కయ్య ఇల్లాలయింది. తల్లిదండ్రులకు కొంత భారం తన వల్ల తీరిందని సంతోషించాడు. కానీ... ఇదేమిటి? తనూ ఊహించని ఈ సమస్య. దీన్ని పరిష్కరించుకోవడం ఎలా? అరవింద అన్నట్లే చేస్తే తన ఆశయాలకు తనలోనే సమాధి కట్టక తప్పదు!

ఆ... తలపే భరించలేకపోయాడు. అరవింద ఎప్పుడు ఆ ప్రసక్తి తీసుకువచ్చినా మౌనం వహించేవాడు. తనకి ఓ చిన్న పల్లెటూరిలో ఉద్యోగం వచ్చినపుడు ఎలా అయినా తన ఆశయ సిద్ధికి పాటుపడటానికే నిశ్చయించుకొని ఆ హాస్పిటల్‌కి డాక్టర్‌లేని కొరత తీర్చాడు. అరవింద మంకు పట్టుతో ఆరు నెలలు కాపురానికి రానేలేదు. అప్పటికే బంధువులంతా వత్తిడి చేయడంతో తప్పదన్నట్లు వచ్చింది. క్షణం క్షణం ఆ ఊరి వాతావరణాన్ని తిట్టుకుంటూ, విసుక్కుంటూ తన మూర్ఖత్వంతో అసహాన్నే వ్యక్తంచేస్తూ రోజులు గడిపింది. ఒక్కోప్పుడు–

"నేను పాడు పల్లెటూళ్ళలో ఉండలేను. అసలా మాటకొస్తే ఈ ముష్టి మట్టి మీద బతకలేను. మా నాన్న ఖర్చులన్నీ భరిస్తాడు. ఏ ఫారిన్‌కో పోదామన్న ఏడ్చి ఛస్తావ్!" అంటూ విరుచుకుపడేది కట్టుకున్న భార్య.

'కాలమే ఆమె మానసిక స్థితిలో మార్పు తీసుకురావాలి' అని ఊరుకునేవాడు. కోరినప్పుడల్లా పుట్టింటికి పంపేవాడు. అరవింద వుండి మాత్రం తననేం సుఖపెడుతోంది గనుక! మరింత అశాంతి తప్ప? అనిపించేది. బాబుని ఎత్తుకొని

## రెండు పుస్తకాలు

"మీ ఆయన ఇంట్లోనే చాలా పెద్ద లైబ్రరి తయారు చేశారే" ఆశ్చర్యంగా చూసింది సుమిత్ర.

"ఆ! ఎన్ని పుస్తకాలున్నా ఉపయోగపడేవి రెండు పుస్తకాలేలే" మూతి విరిచింది గాయత్రి.

"ఏమిటవి?"

"ఒకటి చెక్కు బుక్కు, ఇంకొకటి వంటల పుస్తకం"

– గొల్లపూడి శైలజ


వచ్చినప్పట్నించి ఇల్లు మరీ నరకమైపోయింది. వాడు కాస్త ఏడ్చిస్తే చాలు–

'ఏం కొంపలు మునిగిపోతున్నాయని పుట్టుకొచ్చాడో వెధవ' అని విసుక్కుంటుంది.

రోజులో చాలా భాగం ఇరుగు, పొరుగు ఇళ్ళలోనే పెరుగుతున్నాడు. అరవిందకు వాళ్ళెవరితోను స్నేహం తన స్థాయికి తక్కువనిపించినా 'డాక్టర్ బాబు కొడుకు' అంటూ అందరూ బాబుని ముద్దుచేస్తారు. తన లోకమేదో తనేదో అన్నట్లు ఎప్పుడూ సుదీర్ఘమైన ఆలోచనలతో గడుపుతోంది.

"ఏమిటో తన బ్రతుకు తనకే అనూహ్యమైన మలుపు తిరిగిపోయింది. పాలు, నీరులా కలిసిపోవలసిన తమ ఇద్దరి మనసులు భిన్న భిన్న దృక్పథాలతో ఇలా పయనిస్తున్నాయి. గమ్యం ఎలా చేరుకోగలడు తను?

ఇలా ఓ గంట బరువైన ఆలోచనతో సతమతమైన ప్రభాకరం ఉయ్యాలలోని బాబు ఏడవడంతో వాస్తవంలోకి వచ్చాడు. అరవింద ఇంట్లో లేదు. తల్లి కోసం తల్లడిల్లిపోతున్నాడు బాబు. ఇప్పుడు తనేం చేయాలి? ఎంత తల బాదుకున్నా అంతు



పట్టని విషయం అరవింద ఎక్కడికెళ్ళినట్టు? కింకపట్టి ఏడుస్తున్న పసివాడిని ఊరడించటం తన సాధ్యం కావటం లేదు. పాలు పడితే ఏడుపు మానేస్తాడేమో! పిల్లవాడిని భుజాన వేసుకునే స్టౌ అంటించాడు. నీళ్ళు వేడెక్కుతుంటే పాల డబ్బా కోసం అలమార తెరచిన ప్రభాకరం డబ్బా పైన రెపరెపలాడుతున్న కాగితాన్ని చూసాడు. అతని మనసెందుకో భయంతో కంపించింది.

'అరవింద..! అమ్మో...! అలానే జరిగితే?' అదే అయి వుంటుంది. కాకపోతే ప్రత్యేకంగా పాల డబ్బా మీద ఈ కాగితం ఏమిటి?


తండ్రిలోని ఆందోళన తన మనస్సును తాకినట్టు కెవ్వు కెవ్వున ఏడ్వసాగాడు బాబు. పదేళ్ళ మల్లిక "అంకుల్! బాబు ఏడుస్తున్నాడా! ఆంటీ లేరా?" అంటూ పరుగు పరుగున వచ్చింది.

మౌనంగా ఆ పసిపిల్ల చేతుల్లో తన పిల్లాడిని వుంచాడు.

'ఆంటీ ఇంట్లో లేకపోతే అమ్మ బుజ్జిగాడిని తీసుకొచ్చేయమంది" ఆ అమ్మాయి అలా అనగానే 'అలాగే చెయ్యి' అన్నట్టు సైగచేశాడు ప్రభాకరం. మల్లిక వెళ్ళిపోగానే దడదడలాడుతున్న గుండెతో ఉత్తరం చదవసాగాడు.

"ప్రభా! ఈ ఉత్తరం నీకు ఆశ్చర్యంతో పాటు అసహ్యాన్ని కలిగించవచ్చు. కాని నా గురించి నేను ఎంతో ఆలోచించుకున్న తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నాను. మన అభిప్రాయాలు కలియనప్పుడు మన సులేం కలుస్తాయి. మనసులు కలియని మనుగడ నరకప్రాయమని నా కనిపిస్తుంది. నువ్వు నన్ను ఏ మాత్రం అర్థం చేసుకోలేకపోయావు. నా ఆశయాలు, కోరికలు ఏవీ.. నీ హృదయాన్ని స్పందింపజేయ లేదు. జీవితానికి నువ్విచ్చే నిర్వచనం వేరు. సర్వ సామాన్యంగా అందరిలాగానే పిల్లల్ని కనటం, పెంచటంలో నేను నా జీవితాన్ని కరిగించలేను. నేను కన్న కలలకు సమాధి కట్టుకోలేను. అందుకే నన్ను మెచ్చిన తోడుతో నచ్చిన బాటలో పయనించబోతున్నాను. నీ నుంచి శలవు తీసుకొంటున్నాను. ఇప్పుడు నీకు బాబు పెంపకం జటిలమైన సమస్య. దానికి నువ్వే పరిష్కారం చూసుకున్నా నాకేం అభ్యంతరం లేదు. నాకు కావలసింది, స్వేచ్ఛా జీవనం. నీ జీవితం నుంచి నేను పూర్తిగా నిష్క్రమిస్తున్నాను. నువ్వు నీకు అనుకూలవతియైన మరో యువతిని వివాహం చేసుకో! ఈ ఉత్తరమే విడాకుల పత్రంగా భావించుకో! మీ మధ్యకు వస్తానని భయపడకు!" అస్తవ్యస్తంగానే ముగిసిందా ఉత్తరం.


ప్రభాకరానికి భవిష్యత్తు అంధకార బంధురంగా తోచింది. "ఇంటికి దీపం ఇల్లాలు" అంటారు. కానీ... తన ఇంటి దీపం తనకు చీకటి మిగిల్చింది. నిద్రపోతున్న బాబుని నెమ్మదిగా తెచ్చి పడుకోబెట్టింది మల్లిక. 'ఆంటీ ఇంకా రాలేదా' అంకుల్. ఆ పిల్ల ప్రశ్నకి జవాబు దొరకలేదు.




'వచ్చేస్తుందమ్మా! నేను ఊరికెళ్ళిపోతున్నాను' సర్ది చెప్పి పంపేసాడు. నిముషాలు గడుస్తున్నకొద్దీ కాలం ఎంతో బరువుగా అనిపిస్తోంది. తనేం చేయాలి? ఈ విషయం తెలిస్తే తలో రకంగాను అనుకుంటారు. సమాజంలో తను పరువుగా బ్రతుకగలడా? తననొక రాక్షసునిగా చిత్రీకరిస్తారు. ఎన్నో కథలు అల్లుకుపోతాయి. భర్త చేత వంచింపబడ్డ భార్యను సానుభూతితో చూసే సంఘం భార్యే తన కిలా అన్యాయం చేసిపోయిందంటే హర్షించదు. తన వైపునుంచే తప్పులు వెదుకుతుంది. ఎంత బాధలు పెట్టకపోతే పసిబిడ్డను వదలి వెళ్ళిపోతుంది. అసలీపాటికి ఆ అమ్మాయి ప్రాణాలే తీసుకొని వుంటుందని..' ఎన్ని రకాల అభాండలు వేస్తుంది. పది నెలలు మోసి ప్రసవవేదన పడి, కన్నబిడ్డను ఎలా వదిలివేస్తుంది. అందులో తప్పకుండా భర్త కుట్ర వుండితీరాలి అంటుంది సంఘం. ఈ బండారం బైట పడకముందే కొన్నాళ్ళు తనిక్కడి నుంచి వెళ్ళిపోయితీరాలి.

అరవింద కోసం ఫ్లాస్కులో పోసిన కాఫీ రెండు గుక్కల్లో త్రాగేశాడు. మరి ఆ పైన

## సద్గుణం



కవులు, రచయితలు సుకుమారులు. వారేది ఒనరించినా చూడ ముచ్చటగా వుంటుంది. వాళ్ళ అడుగుజాడల్లో నడవాలనిపిస్తుంది. వ్రాయడమేగాక వాళ్ళు ఆచరణలో చూయిస్తారు కూడా. సాధారణ జనులకు, వారికి చాలా వ్యత్యాసం వుంటుంది. మామూలు మనుషులు తింటున్నా, తాగుతున్నా, పొగను పీలుస్తున్నా అసహ్యంగా వుంటుంది. కనీసం సంస్కారం అందులో చూయించరన్న ఏవగింపును కలిగిస్తారు. ఆ వాలకాన్ని చూస్తుంటే తినడం, తాగడం, పొగ పీల్చడం లాంటి అసభ్య ప్రవర్తనల జోలికి పోకూడదనిపిస్తుంది. అదే కవులు, రచయితలు అయితే చక్కని రసస్ఫూర్తిని కలిగించేలా చేస్తారు. కీ.శే. కళాప్రపూర్ణ రావూరు వేంకట సత్యనారాయణరావుకు సిగరెట్టు అలవాటుండేది. వారు అందంగా పొగను వదులుతుంటే చూడాలనిపించేది. మొత్తం సిగరెట్ కాలిన తర్వాత నిప్పను కూడా ఆయన ఎంతో సునిశితంగా ఆరేసేవాడు. ఎక్కడ ఆ నిప్పకు బాధ కలుగుతుందోనన్నంత మెత్తగా గోడకు కుంచెను అద్దినట్లుగా చల్లార్చేవారు. మిగిలిన మొండును దానికి దెబ్బ తగులుతుందనో కాబోలు మెల్లగా భూమ్మిదికి జారవిడిచేవాడు. కసికసిగా నలిపి నిర్దాక్షిణ్యంగా గిరాటేసేవాళ్ళను చూస్తుంటాం. అలాకాక రావూరు ఆ ప్రక్రియను కూడా గౌరవ భావంగా చేసేవారు. అందువల్ల గొప్ప రచయితలుగా పేరొంది ప్రసిద్ధిచెందినారు. విషయాన్ని కల్పించుటలో ఆయనకు ఆయనే సాటిగా ఖ్యాతి గడించినారు.

— జి.శ్రీశైలం

ఏమీ ఆలోచించలేదు. మనసు గట్టిచేసుకు న్నాడు. రిక్షా రైలుస్టేషను వైపు పయనిస్తోంది. వడిలో పసిబిడ్డతో కదలిపోతున్నాడు ప్రభాకర్. మనశ్శాంతి కోసం పరిష్కారం వెదుక్కోవడం కోసం తన ఈ ప్రయాణము, ముందుగా తిరు పతికి. దర్శనం చేసుకోవాలి. నేటి యువతలో కొరవడిపోతున్న దైవభక్తి ప్రభాకరంలో మాత్రం పరిపూర్ణంగానే వుంది. లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరులు ఆది దంపతులు. మన సాంప్రదాయాలు కుటుంబ వ్యవస్థ అన్నీ దాంపత్య జీవనము మీదనే ఆధారపడి వున్నాయి. అగ్నిసా క్షిగా ముడివేయబడ్డ వివాహ బంధానికి ఎంతటి పవిత్రత వుంది. తనే... దురదృష్టవంతుడు. తనలో సగమై నిండు నూరేళ్ళు బ్రతుకు పంచు కోవలసిన అర్ధాంగి అన్యాయం చేసింది తనను. దైవ సన్నిధిలో గడిపి మనశ్శాంతి పొందాల నుకున్నా సాధ్యపడడం లేదు. తన జీవితంలోని అలజడి పదే పదే మనస్సు వికలం చేస్తోంది. ఏ ఆది దంపతులైన తమలోని దైవత్వంతో అర వింద మనసు మార్చి మళ్ళీ తనదానిగా చేసి దీవిస్తే అలాంటి అద్భుతం ఏదైనా జరగాలి. మనుష్యుల వల్ల సాధ్యపడని పనులు కొన్ని భగవత్ ప్రేరణతో జరుగుతాయి అంటారు. అప్ప డిక బిడ్డకి తల్లి ప్రేమ కొరత వుండదు. తండ్రి ఎంత లాలనగా చూసినా ఎంతటి అభిమానంతో జీవిత సర్వస్వాన్నీ ధారపోసినా బిడ్డ పెరిగేందుకు కావలసినది మాతృమూర్తి ఆప్యాయత. ఆ తల్లి ప్రేమామృతాల జల్లు. ఆ విషయం తనకు ఇదివరకే కొంతవరకు అవగతమై వున్నా ఇప్పుడు ఈ నాలుగు రోజులలో అనుభవానికి పూర్తిగా వచ్చేసింది. పసిబిడ్డతో తను ఈ ప్రయాణం ప్రారంభించినప్పటి నుంచి ఎన్ని వింత పరిస్థితులు ఎదుర్కొన్నాడని. ట్రైన్‌లో అంతా చేతుల్లో పసివా డితో ప్రయాణిస్తున్న తనని విచిత్రంగా చూశారు. ఆడవాళ్ళయితే మరీను. ప్రతి ఇద్దరు చెవులు కొరుక్కోవడమే! తల్లిలేని పిల్లాడయి వుంటాడు. పాపం ఎటు వెడుతున్నారో ఏమో... అయినా ఒక్కరూ.. మగాయన.. చంటిపిల్లాడితో కష్టమే! ఈ మోస్తరు ఎన్నెన్నో సంభాషణలు విన్నాడు తను.

బాబు మాత్రం తల్లికోసం ఎంత బెంగపడ్డాడో ఏమో... గుక్కెడు పాలు కూడా త్రాగకుండా ముఖం కందిపోయేలా, కడుపు ఉబ్బిపోయేలా ఏడ్చి జ్వరం తెచ్చుకున్నాడు. ఒక ఆమె తనతో నెమ్మదిగా మాటలు కలిపి తల్లడిల్లుతున్న తన బాబును దగ్గరకు తీసి చనుబాలు ఇచ్చి ఊరడిం చినప్పుడు తనూ ఆవిడ మీద కృతజ్ఞతాభావం తన మనస్సులో చోటుచేసుకోలేకపోయింది. ఎంతో అవమాన భారంతో కృంగిపోయాడు. అరవింద లేకుండా పిల్లాడిని తను సాకనే లేడు. బంధు వుల సహకారంతో, ఆయాల ఆదరణలతోను తను వీడ్ని పెంచినా తన కది పూర్తి సంతృప్తిని ఇవ్వదేమో? తన గుండె బరువు కొండగా పెరి గిపోతుంది. ఆ కొండ ద్రవించి కన్నీరై జలజలా ప్రవహించింది. తన బసలో తలుపులు మూసు కొని ఏకాంతంగా రోదించాడు. స్త్రీకి కన్నీరు, దుఃఖం చిటికెలో ప్రతి చిన్న విషయానికి అతి సహజంగా వచ్చేస్తుంది. కానీ... మగ మనసు ఎంతో గంభీరమైనది. ఏ మోస్తరు ఆవేదన ఎదురైనా భరాయించుకుంటుంది. తొందరగా దుఃఖానికి చోటివ్వదు. తన ఇలాంటి స్థితి రాని స్తాడా? ఆడది అయివుండి, తల్లి అయి కూడా అరవింద ఎంత సులువుగా భర్తతో, కన్నబిడ్డతో బంధాన్ని తెంచుకుంది. పరువు, ప్రతిష్ఠ గురించి పట్టనే లేదు ఆమెకు. కానీ... తను పరువు కోసమే పది మందికి తెలియకుండా బాబుతో సహా ఇలా వచ్చేసాడు. పసివాడనే బంధాన్ని తెంచుకోలేకపోతున్నాడు. అయినా తన పిచ్చి కానీ... దాస్తే మాత్రము దాగే రహస్యమా! తను ఇలా ఎన్నాళ్ళని గడుపగలడు? అరవిందలానే గత జీవితానికి స్వస్తిచెప్పి కన్నబిడ్డను కాదనుకొని ఏ అనాథాశ్రమానికో వదలి కొత్త జీవితాన్ని ప్రారం




భించాలి. కానీ... తన మనస్సుకి విరుద్ధం. మన సంప్రదాయాలు, బంధుప్రీతి ఆ మోస్తరు ఊహే రానివ్వడం లేదు అతనిలో! అసలు ఇంత వరకు తనీ విషయాన్ని దాచివుంచటానికి ఇది వెల్లడయితే ముహూర్తాలు పెట్టుకున్నా... చెల్లి పెళ్ళి గల్లంతు అవుతుందేమో... అనే భయం. అయినా ఇక లాభం లేదు. తను ఒంటరిగా ఈ ఆవేదన అనుభవించలేడు. తనవాళ్ళందరితో పంచేసుకోవాలి. తన గృహలక్ష్మి కలిగించిన ఈ విచిత్రమైన పరిస్థితి తనను నిందలపాలు చేస్తుంది. తను ఇప్పటిదాక ఆలోచించనేలేదు.. కానీ... తన అత్త,మామలు కూడా దుమ్మెత్తిపోసేది తననే! అరవిందను మాయం చేసాడు అన్న అభాండం కూడా నెత్తిన పడినా పడవచ్చు. ఒక పత్ని, ఒక మాట ఆదర్శమైన ఆ శ్రీరామచంద్రుడు తనకూ... ఆదర్శమైనా లెక్క చేయదు లోకం. ఉన్నట్టుండి మటుమాయం అయిన అరవింద తన బ్రతుకులో ఎంత చిచ్చు రగిల్చింది. ఏ తీర్థయాత్రలోనూ.. మన శ్శాంతి దొరకదు. తన సమస్యకు పరిష్కారం లభించదు అనుకున్న ప్రభాకరం ఇల్లు చేరుకున్నాడు. తలుపులు తెరిచేసరికి పోస్ట్‌మేన్ అందించిన కవరు ఆందోళనగా చించాడు. అందమైన ఆణిముత్యాల్లాంటి ఆ దస్తూరి. సందేహం లేదు అరవిందదే! ఎక్కడ నుంచి... ఏమని? ఆ అక్షరాల వెంట అతని చూపులు పరుగులుతీస్తున్నాయి. ఒకో వాక్యం చదువుతున్న కొద్దీ అతని మనసు ఎలానో అయిపోతోంది. "పతి దేవుడు" అని సంబోధించి లేఖ ప్రారంభించింది. "మీ అరవింద మీ దానిని అనుకునే అర్హత నాకు ఈ జన్మకు లేకపోయినా ఈ ఒక్కసారికి మీ... అని అంటున్నాను. నన్ను మీరు క్షమించలేరని నేను చేసిన ద్రోహం సృష్టిలోనే విరుద్ధమని, దాంపత్య జీవితానికే కళంకం అని నా మనసుకు కమ్మిన పొరలు తొలగిపోయాక తెలుసుకున్నాక మీకు మళ్ళీ ఎప్పటికీ చేరువకాగలననే దురాశ మాత్రం లేదు. మళ్ళీ తిరిగి మీ అర్థాంగిగా మీరు ఇచ్చిన కానుక బాబు తల్లిగా వుండాలనే దుస్సాహసం చేయను. నాగరికతా వ్యామోహంలో కొట్టుకుంటూ అమృతతుల్యమైన మీ... అనురాగాన్ని కాలదన్నుకొని మృత్యు కోరల్లో చిక్కుకున్నాను. నా మనోభావాలు కని పెట్టి అందుకు తగిన అందమైన వల పన్ని తీసుకువచ్చిన ఆ పురుషపుంగవుడు కోరుకున్న జీవితాన్ని అందిస్తానని నాకు ఇచ్చిన మాటలలో యదార్థం ఏమిటో ఇక్కడ బ్రోతల్ కంపెనీలో తప్ప నాకు బోధ పడలేదు. 'పడతులందరు అతి పవిత్రమనుకునే పసుపు, కుంకుమలు నా పాలిట సంకెళ్ళని, మగువలందరు మహత్తర వరంగా భావించుకునే మాతృత్వాన్ని ఏదో శాపం' అని భ్రమలో పడ్డ నేను ఈ జీవితంలోకి వచ్చాక కానీ.. ఆ విలువలు తెలుసుకోలేకపోయాను. నేను కోరుకున్న స్వేచ్ఛ అర్థరహితమైనది. కానీ... శీలాన్ని బలిచేసి ఇలా మురికి కూపంలో బ్రతకడం కన్నా మరో మోస్తరు జీవితం అయినా చాలు నెట్టుకుపోతాను దైవ ప్రేరణతో కొందరు పుణ్యాత్ముల సహకారంతో ఈ చెర దాటగలిగేను. నా హృదయాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసుకున్నాను. అందుకే మిమ్మల్ని పతిదేవుడని సంబోధించగలిగాను. దేవుడంటే దూరాన వుండి రక్షించేవాడు అని కదా! మీ నుంచి నేను కోరేది ఆ రక్షణే నేను నిర్లక్ష్యంగా వదిలి వచ్చేసిన మంగళసూత్రాలు ఇవ్వడు నాకు కావాలి. ఆనాడు మీ చేతులతో అతి పవిత్రంగా వేయబడ్డ ఆ బంధాన్ని వేసుకొని పవిత్ర జీవనాన్ని గడుపుతాను. మమకారాన్ని తెంచుకొని నా కన్నతండ్రినే విడిచిపెట్టిన బాధ నుండి ఉపశమనాన్ని పొందటం కోసం ఏ బాలసదనంలోనో పసికూనల సేవలో బ్రతుకువెళ్ళదీయాలని అనుకుంటున్నాను. ప్రభాకరానికి తన జీవితంలో రేగిన పెనుతుఫాను ఇట్టే మాయమైనట్టు తోచింది. అరవిందను తను మనస్ఫూర్తిగా క్షమించగలడు.

భర్తలు ఎంతటి దుర్మార్గానికి పాల్పడినా,

## ఫేట్

స్వప్నం చేజారుతూన్న వేళ
నక్షత్రాలు నీలి కోణాలతో
నేల దిగుతూ క్షతగాత్రులయ్యేవేళ
దీన జల తరంగిణిలో
కళ్ళు తిరుగుతూన్న స్వనం
శరీరంలో నేల రాలుతూన్న కళ్ళు
ముక్కు బేసర్ల ముని పంటిపై
పతనమై పోబోతూన్న ఆకాశం
బిగించిన తీగపై పదాల పాదాలు
తడబడుతూ వాటి చూపంతా
మీ పెళ్ళిళ్ళయిన కాలి వేలి మెట్ల మీదే
నక్షత్రాలు నీలిపాలు కురుస్తోంటాయి
నా బిగించిన వొదులొదులు వక్షస్థలం మీద
ఆకాశపు టాహ్వానాన్ని నా సర్కసు డేరాలోంచి
అందుకో బోయిన నాకు జారిపోయిన
వెన్ని వెండి మెట్లు నిచ్చెనతోబాటూ
నిలూగా మీమీద హఠాత్తుగా పడిపోతానెప్పుడో
పతనం మేరు పర్వతం మీంచే
స్వప్న సముదాయం మునివేళ్ళలోంచి జారి
మీ కళ్ళ లోయల్లోకి దొర్లుకొంటూ...

— 'మో'

ఎంతగా హింసించినా చల్లని మనసుతో వారితో సహజీవనాన్ని గడపిన సతీమతల్లులు ఈ పుడమి పైనే! ఆ... ఆడ మనసులకు అంతటి క్షమాగుణం భర్తల పట్ల అంత అనురాగం, ఆరాధనా భావం వున్నప్పుడు మగ మనస్సుకు మాత్రం అలాంటి స్పందన ఎందుకు కలగకూడదు. అరవింద ఎప్పటికీ తనదేనిందు నూరేళ్ళు ఆమెతో టిదే జీవితం తనకు. అరవింద వ్రాసిన లేఖను ప్రేమగా ముద్దుపెట్టుకున్నాడు.

పార్శిలులో తనకు మాంగల్యం వస్తే అదే... పది వేలని ఎదురుచూస్తున్న అరవింద తను భార్యగా, మాతృమూర్తిగా స్వాగతం ఇవ్వవలసి వచ్చేసరికి నిలువెల్లా కరిగిపోయింది. తనువంతా అశ్రువుల జరధారలై భర్త పాదాలపై ఒరిగిపోయింది. ఒక్క క్షణంలోనే అక్కున చేర్చుకున్న పతి 'దేవునిలో ఆమెకు ఒక కందుకూరి, ఒక గురజాడ, ఒక రాజారామమోహన్‌రాయ్‌ఒకే ఆకృతి ధరించి దర్శనమిచ్చారనిపించింది. ఈ మగ మనస్సు లో ఎంతటి ఔన్నత్యం. తనేమిటో తెలుసుకోలేకుండా ప్రవర్తించిన స్త్రీకి మళ్ళీ ఆ మనస్సులో నాటిదే స్థానాన్ని ఇచ్చింది. లేకపోతే తనెంత పతనమై వుండేది?

భర్త చేతులతో మళ్ళీ మాంగల్యం ముడి వేస్తుంటే దివ్యత్వాన్ని పొందిన అనుభూతిలో పరవశించిపోయింది.

